క్లుప్తంగా

రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ రేపు



అడ్డతీగల: మండలంలోని వేటమామిడిలో వెలిసిన రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవం ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు బోనాల ఊరేగింపు, 9 గంటలకు అమ్మవారి బోనాల సమర్పణ, 10 గంటలకు చిన్న మస్తాదేవి హోమం నిర్వహిస్తామన్నారు. ఆయా కార్యక్రమాలు అనంతరం అన్న సంతర్పణ జరుపుతామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొవాలని కోరారు.

నాడు-నేడు పనులు వేగవంతం



మాసాద పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంఈవో బాబూరావు

హుకుంపేట: నాడు–నేడు పథకం ద్వారా పాఠశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంఈవో బాబూరావు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మాసాద, బోడిగాపుట్టు పాఠశాలలను ఆయన శుక్రవారం సందర్శించారు. నాడు–నేడు పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులున్నారు.

తహసీల్దార్‌గా సూర్యకుమార్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన విజయసూర్యకుమార్

రంపచోడవరం: రంపచోడవరం తహసీల్దార్‌గా పి.వి.విజయ సూర్యకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట ఆర్‌డీఓ కార్యాలయంలో డీటీగా పనిచేసిన ఆయనను పదోన్నతిపై రంపచోడవరం తహసీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా సమస్యలు పరిష్కారిస్తానని తెలిపారు. డీటీలు పి.వెంకటేశ్వరరావు, సత్యనారాయణలు, సిబ్బంది తహసీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

192 మందికి టీబీ పరీక్షలు



టీబీ స్క్రీనింగ్ టెస్ట్‌లను నిర్వహిస్తున్న వైద్యులు

జి.మాడుగుల: డీటీసీవో డాక్టర్ టి.విశ్వేశ్వరనాయుడు సూచనల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 192 మందికి పరీక్షలు చేసి, ఎక్స్‌రేలు తీశారు. టీబీ నియంత్రణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగం తదితర సూచనలు తెలియజేశారు. డాక్టర్లు సి.రాజ్యలక్ష్మి, ఎ.కృష్ణమూర్తి, రీసెర్చ్ అసిస్టెంట్ అనిల్, ఐసీఎంఆర్ సిబ్బంది లక్ష్మి, శాంతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు శిక్షణ

దేవీపట్నం: ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 11.30 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.రత్నకుమారి చెప్పారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు, సచివాలయ కన్వీనర్, వైస్ ఎంపీపీలు స్థానిక సర్పంచ్‌లు, ప్రభుత్వ ప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, డీటీ, ఈవోపీఆర్డీలు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

జగనన్న సురక్షతోనే సమస్యల పరిష్కారం



అరకులోయలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి



రంపచోడవరంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యశాస్త్రి



అడ్డతీగలలో అవగాహన కల్పిస్తున్న మండల ప్రత్యేకాధికారి రాఘవన్



గంగవరంలో సూచనలిస్తున్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ

అరకులోయ రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై శుక్రవారం జిల్లా వ్యాప్తంగా సమీక్ష సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. సచివాలయం సిబ్బంది సమన్యాయంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సచివాలయం, గ్రామవలంటీర్ల సేవలపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ గ్రామ వలంటీర్‌కు కేటాయించిన గృహాలను సందర్శించి ఆయా కుంటుంబ సభ్యుల అవసరాలను గుర్తించి వారిచే దరఖాస్తు చేయించాలని సంబంధిత డాక్యుమెంట్లను డిజిటల్ సహాయకుల ద్వారా సచివాలయంలో ఆన్‌లైన్ చేయించాలని సూచించారు. అనంతరం ఆయా దరఖాస్తులను వీఆర్వో, తహసీల్దార్ లాగిన్ ద్వారా ధ్రువపత్రాలు అందజేయటం జరుగుతందన్నారు. ప్రజలకు కావల్సిన 11 రకాల ధ్రువపత్రాలు ఈ నెల రోజులు ఉచితంగా అందజేస్తారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా శిబిరాలు నిర్వహణకు షెడ్యూల్ సిద్ధమైందన్నారు. ఇందులో భాగంగా తహసీల్దార్, ఎంపీడీవో రెండు బృందాలుగా ఆయా గ్రామాలు సందర్శిస్తారన్నారు. గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే అనేక పథకాలు అమలుచేసి తద్వారా ప్రజల లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వం అర్హత కలిగిన ఏ ఒక్కరూ లబ్ధిపొందకుండా మిగిలిపోరాదన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆశయ సాధన లక్ష్యంగా కలసి పనిచేయాలని సూచించారు. అరకులోయలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఎంపీటీసీ సభ్యుడు రాంచందర్, నాయకులు అర్జున్, గురుమూర్తి,న ర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ నాగమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, నాయకుడు సింహాచలం, ఎంపీటీసీ సభ్యులు వరహాలమ్మ, దేవా, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి పి.గోవిందరాజులు, ఎంపీడీవో సీహెచ్.చంద్రశేఖర్ రావు, తహసీల్దార్ కె.అప్పలస్వామి, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, ఏపీఎం సుందరమ్మ, ఎంపీటీసీ గబ్బాడి సన్యాదొర, ఈశ్వరావు, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, చిలకమ్మ, మాలన్న, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎంపీపీ బంధం శ్రీదేవి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, ఉప సర్పంచ్ వీఎం కన్నబాబు, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జి.రాఘవన్, ఎంపీడీఓ కె.బాపన్నదొర, తహసీల్దార్ తాతారావు, ఈవోపీఆర్డీ చిన్నబాబు, ఏవో సువర్ణకుమారి పాల్గొన్నారు.

గంగవరం: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో పలుచోట్ల జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకర్, ఈవోపీఆర్డీ మధుసూధనరాజు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శులు శివప్రసాద్, స్వరూప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్‌లు సోడె నరసమ్మ, పూనెం సరోజనీ, నాయకుడు మాచర్ల గంగులు, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు.



వై.రామవరంలో సమీక్షిస్తున్న డీటీ సుధాకర్



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి టెలీకాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రేఖపల్లిలో జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజాప్రతినిధులు



ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న డీపీఆర్వో గోవిందరాజులు, అధికారులు

26న నాడు-నేడు పనులపై సమావేశం

కొయ్యూరు: మనబడి నాడు–నేడు పనులపై ఈ నెల 26న అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య శుక్రవారం తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లతో పాటు ఇతర అంశాలపై జరిగే సమావేశానికి విధిగా సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకులు, ఇంజినీరింగ్ సహాయకులు, హెచ్‌ఎంలు, ఏటీడబ్ల్యూవో, ఎంఈవో, ఈవోపీఆర్డీ, సీడీపీవో, ఏపీఎం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఎంబీఎస్ఎస్ ఏఈ పాల్గొవాలని కోరారు.

పాఠశాలకు నీరు సరఫరా

చింతపల్లి: స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలకు శుక్రవారం ట్యాంకర్‌తో నీరు సరఫరా చేశారు. పాఠశాలలో బోర్లు పాడవడంతోపాటు, భూగర్భ జలాలు అడుగంటికి పోయాయి. దీంతో పాఠశాలలో నీటి ఎద్దడి నెలకోంది. విషయం తెలుసుకోన్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత తదితరులు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసి సమస్యను పరిష్కరించారు. వెంటనే బోర్లు మరమ్మతులు, కోత్త బోర్లు నిర్మించాలని వారు అధికారులను ఆదేశించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

డుంబ్రిగుడ: మండలంలోని గొట్టిగూడ, గోరపూర్ గ్రామాల్లో హుకుంపేట జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం శుక్రవారం సందర్శించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు.

వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిటీసీలు రామ్మూర్తి, శత్రుఘను, రామచంద్రుడు, నోభో, పూర్ణ, నాయకులు గెన్ను, పురుషోత్తం, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం



గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



చూచిరేవులగూడెంలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతపల్లిరూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని అన్నవరం పంచాయతీ పరిధిలో పనసలపాడు, నేరేడువీధి, భరింగబంద, అన్నవరం కాలనీ, అన్నవరం, కొత్తూరుబయలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 243 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సకాలంలో, సక్రమంగా పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే వద్ద గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ప్రభుత్వ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, చింతపల్లి సర్పంచ్ దూరియ పుష్పలత, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, ఎంపీడీవో ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

కూనవరం: ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల పరిధులోని చూచిరేవుల గూడెం సచివాలయం పరిధిలో చూచిరేవుల, చూచిరేవులగూడెం, పైదిగూడెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 280 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి సందర్శించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుతీరను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, సర్పంచ్ తెల్లం నిరోషా, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు డి.గంగాధర్, ఎ.వెంకట్రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు కె.అనంతలక్ష్మి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మండల పార్టీ కన్వీనర్ ఆలూరి కొటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు ఎస్.కొండలరావు, మండల వ్యవసాయ సలహా చైర్మన్ ఇంటి పూర్ణానందం, నాయకులు గుజ్జా బాబు, ఎస్.సత్యనారాయణ(జాన), ఎస్.నర్సింహారావు, కె.మోహన్ రావు, దివాకర్, పాపారావు, సర్పంచ్‌లు, తహసీల్దార్ అనసూయ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు,

వరి విత్తనాల పంపిణీ



చింతకర్రపాలెంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

వై.రామవరం: మండలంలోని చింతకర్రపాలెం రైతు భరోస కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు 90 శాతం ప్రభుత్వ సబ్సిడీపై వరి విత్తనాలు అందజేశారు. వ్యవసాయశాఖ ఏఓ ఉషారాణి అధ్యక్షతన ఎంపీపీ కడబాల ఆనంద రావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు పల్లాల బాలురెడ్డి, ముత్యాల నూకరాజు చేతుల మీదుగా విత్తనాలు పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు కనకరాజు, బాబి, తిరుపతిరెడ్డి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారికి ప్రత్యేక గుర్తింపు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: పార్టీ కోసం కష్టపడి పనిచేస్తేనే ప్రత్యేక గుర్తింపు వస్తుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కలిపి పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా సంబంధిత సచివాలయ సిబ్బంది దృష్టిలో తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు. గ్రామాల నుంచి ప్రజలు సమస్యలపై అందించిన వినతులను ఎమ్మెల్యే పాల్గుణ పరిశీలించారు. వాటిని దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యులు భీమరాజు, రాంచందర్, సర్పంచ్ వెంకటరావు, నాయకులు సాంబ, శ్రీరాం, నర్సింగ్, సన్యాసిరావు, చిరంజీవి, అర్జున్, శ్రీను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ

జి.మాడుగుల: మండలంలోని పాలమామిడి పంచాయతీ ఎ.బంధవీధి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో చంద్రశేఖరరావు శుక్రవారం సందర్శించారు. కేంద్రంలోని గుడ్లు, పౌష్టికాహారం స్టాక్‌ను, రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సక్రమంగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. స్థానిక వైఎస్సార్‌కేపీని సందర్శించి పీఎంఈజీపీ రుణాలకు ఎంపికైన దరఖాస్తులను పరిశీలించారు. సర్పంచ్ కిముడు రాంబాబు, ఏపీఎం సుందరమ్మ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం



జేవీకే కిట్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కామరాజుదొర

గంగవరం: మండలంలోని టేకులవీధి(కొత్తాడ) గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్‌లను సర్పంచ్ శారపు కామరాజుదొర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమేష్‌బాబు దొర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటా సర్వే



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి షమా

అడ్డతీగల: మండలంలోని దుప్పులపాలెం పీహెచ్‌సీలో వివిధ విభాగాల వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో వైద్యాధికారి డాక్టర్ షమా శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు కుష్టు వ్యాధి సర్వేపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, వివరాలు పీహెచ్‌సీకి పంపిస్తే ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. వైద్యాధికారి స్పందన ,హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీనివాసరావు

మారేడుమిల్లి: మారేడుమిల్లి ఇన్‌చార్జిగా ఎంపీడీవో విత్తనల శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన రాజవొమ్మంగి ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్నారు. మారేడుమిల్లి ఎంపీడీవో వీరా కిషోర్ ట్రైనింగ్‌కు నిమిత్తం వెళ్లడంతో ఇన్‌చార్జీగా ఎంపీడీవో శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు.

వాతావరణం అనుకూలం: ఖరీఫ్‌కు సన్నద్ధం



దుక్కి పనులు చేస్తున్న గిరిజన రైతులు

రాజవొమ్మంగి: ప్రస్తుతం వాతావరణం అనకూలించడంతో ఏజెన్సీలో ఖరీఫ్ పనులకు గిరిజన రైతులు సన్నద్ధమయ్యారు. సుమారు 15 రోజులుగా తీవ్ర ఎండలతో రైతులు సాగుకు ఆందోళన చెందారు. అయితే వాతావరణంలో మార్పులు వచ్చే వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ప్రభుత్వం వరి విత్తనాలు పంపిణీ చేయడంతో ఖరీఫ్ పనులకు శ్రీకారం చుట్టారు. జూన్ నెల సాధారణ వర్షపాతం 202 ఎంఎం కాగా నిన్న మొన్నటి వరకు మండలంలో కేవలం 16.7 ఎంఎం వర్షం కురిసింది. కాగా బుధ, గురు వారాల్లో కురిసిన భారీ వర్షాలకు సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. మండించే వేసవి వాతావరణం ఉన్నట్లుండి చల్లబడి వర్షాలు మొదలు కావడంతో తొలకరి పంటల సాగుపై రైతులు దృష్టి సారించారు. ఇప్పటికే ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై మండలానికి 12 టన్నుల వరి విత్తనాలను రైతులకు అందుబాటులోకి వచ్చాయి. పొలాల్లో చిరుధాన్యాల విత్తనాలు చల్లడంతో పాటు దుక్కి పనులు చేపడుతున్నారు.

సంత ఏర్పాటుకు చర్యలు



సంత ఏర్పాటు చేసే ప్రాంతాన్ని శుభ్రం చేసిన గ్రామస్తులు

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ బాలరేవులలో ప్రతీ గురువారం సంత ఏర్పాటుకు సిద్ధం చేసినట్టు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సుమర్ల సూరిబాబు శుక్రవారం తెలిపారు. బాలరేవుల వరకు బీటీ రోడ్డు ఉండడంతో వాహనాలు వచ్చే అవకాశముందన్నారు. ఈ మేరకు అక్కడ సంత ఏర్పాటుతో సుమారు 15 గ్రామాల గిరిజనులకు ఎంతో ఉపయోగముంటుందన్నారు. బాలరేవుల నుంచి లోయలపాలెం వెళ్లే మార్గంలో ఉన్న స్థలంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. సంతపాకలలో కూడా సంత ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

కొయ్యూరు: నల్లగొండలో చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ శుక్రవారం పర్యటించారు. ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతో ఆరోగ్యం ఉంటుందన్నారు. పిచ్చిమొక్కలు తొలగించాలని, నిల్వ నీటిని పారబోయాలని సూచించారు. గ్రామంలో పేరుకపోయిన వయ్యారిభామ మొక్కలను తొలగించారు. ఆమె మాట్లాడుతూ వయ్యారిభామ మొక్కల వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదముందని తక్షణమే తొలగించాలని గ్రామస్తులకు సూచించారు.

వైఎస్సార్ బీమాతో ఆసరా



వైఎస్సార్ బీమా చెక్కును అందజేస్తున్న సర్పంచ్ బొజ్జయ్య

రంపచోడవరం: వైఎస్సార్ బీమా ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని సర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. గొట్టాలరేవులో ఇటీవల మృతి చెందిన సుకలేటి లక్ష్మారెడ్డికి వైఎస్సార్ బీమా కింద మంజూరైన చెక్కును మృతుడి భార్య దుర్గకు శుక్రవారం సర్పంచ్ బొజ్జయ్య అందజేశారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ ఖాజావల్లి, గృహ సారథులు శివబాబు, వంశీ కృష్ణ, వార్డు సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.